నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

సోమవారం
17 ఫిబ్రవరి
2025
పేజీలు 8

గుంటూరు
పల్నాడు





# అద్దంకి - నార్కెట్‌పల్లి రోడ్డుపై ఘోర ప్రమాదం






## జీజీహెచ్‌లో జీబీఎస్ ప్రమాద ఘంటికలు..

### గుంటూరులో చికిత్స పొందుతూ మహిళ మృతి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో** ప్రకాశం జిల్లా అలసందలపల్లికి చెందిన కమలమ్మ గులియన్-బారీ సిండ్రోమ్ (జీబీఎస్)తో గుంటూరు జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందింది. తీవ్ర జ్వరం, కాళ్లు చచ్చుపడి పోవడంతో కొన్ని రోజులుగా వెంటిలేటర్‌పై **మిగతా 3వ పేజీలో**







## ప్రజాపక్షమో... ప్రభుత్వ పక్షమో తెలుసుకోండి..

- **ముమ్మర ప్రచారంతో దూసుకుపోతున్న ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు**
- **నేను ఉద్యోగ,ఉపాధ్యాయ, నిరుద్యోగ, కార్మిక వర్గ పక్షపాతిని**
- **పోరాటమే నా మార్గం.. ప్రజాసేవకే నా జీవితం అంకితం..**
- **పిడిఎఫ్ అభ్యర్థి ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు**

**గుంటూరు ప్రతినిధి, మేజర్ న్యూస్ :** విద్యార్థిగా నిరుద్యోగిగా తోటి ఉపాధ్యాయుడుగా ప్రభుత్వ ఉద్యోగులు, నిరుద్యోగుల కష్టసుఖాలు తెలుసుకొని ప్రజాక్షేత్రంలో బాధిత వర్గానికి ప్రతినిధిగా ఉద్యమాల కోసం జైలు ఊసులను లెక్కించాను. లాఠీలకు నా శరీరాన్ని అప్పగించాను.. అవమానాలకు, ఎత్తిపొడుపులకు దెబ్బలకు ఏనాడు వెరవని నైజం నాది. కార్లు బంగాళాలతో రాజకీయం చేస్తూ.. నిత్యం వ్యాపారాలలో తలగమునకులయ్యే వ్యక్తిని కాను నేను. నా లక్ష్యం సమస్యల పరిష్కారం. నా మార్గం పోరాటం.. నా ఆశయం సమ సమాజం. అంటూ పిడిఎఫ్ అభ్యర్థి ఎమ్మెల్సీ కే.యస్.లక్ష్మణరావు హంగు ఆర్భాటాలు, దాబు దర్పాలు లాంటి వాటిని మచ్చుకైనా దరిచేరినీయకుండా ఎన్నికల ప్రచారంలో తిరుగుతున్నారు. ప్రతిరోజు ఉద్యోగ ఉపాధ్యాయ నిరుద్యోగులను కలుస్తూ తాను చేసిన పోరాటాలను, తన నైజాన్ని వివరిస్తూ, ఉద్యోగుల అవసరాల కోసం, నిరుద్యోగుల ఆకాంక్షల మేరకు, ప్రజా సమస్యల పరిష్కారమే అజెండాగా ప్రభుత్వం ఏదైనా పోరు చేయక తప్పని నైజం నాదంటూ ఎందుకుల ప్రచారంలో పిడిఎఫ్ అభ్యర్థి ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు చేస్తున్నటువంటి ప్రసంగాలు సాధారణ పౌరులను సైతం ఆలోచింప చేస్తున్నాయి. తనకు వ్యాపారాలు లేవని, అబద్ధాలు చెప్పడం తన నైజం కాదని, నాడైనా నేడైనా ఏనాడైనా ప్రజల కోసమే నిలబడతానని ఇదంతా అది నేను కొత్తగా చెప్పడం లేదని గత 15 ఏళ్ల చరిత్రను తిరగేసిన ప్రతి ఒక్కరికి అర్థం అవుతుందని ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణ్ రావు **మిగతా 3వ పేజీలో**

## క్రికెట్ కిట్ అందజేత



**తాడేపల్లి, మేజర్ న్యూస్ :** పల్లెటూరు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జొన్న రాజేష్ ఆధ్వర్యంలో యువతకు క్రికెట్ కిట్ అందజేశారు. ఆదివారం తాడేపల్లి లోని ప్రెస్ క్లబ్ లో పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ (ఏపీ ఎమ్ ఎస్ ఐ డి సి) చేతుల మీదుగా క్రికెట్ కిట్ ను క్రీడాకారులకు అందజేయించారు. క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న జొన్న రాజేష్ ను అభినందిస్తున్నట్లు చిల్లపల్లి శ్రీనివాసరావు తెలిపారు. జొన్న రాజేష్ మాట్లాడుతూ గత నెలలో ఉండవల్లి దేవుడు మన్యం గ్రౌండ్ ఆవరణలో క్రికెట్ లీగ్ నిర్వహించిన సమయంలో అక్కడి క్రీడాకారులు తమకు క్రికెట్ కిట్ కావాలని విజ్ఞప్తి చేశారని తెలిపారు. ఈ మేరకు క్రికెట్ కిట్ ను అందజేయించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు అంబటి తిరుపతిరావు, సామల నాగేశ్వరరావు, బడే కోమలి,చిట్టెం అవినాష్, పర్వతం మధు, దినేష్ చక్రవర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపీ ఎమ్ ఎస్ ఐ డి సి చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు ను తాడేపల్లి ప్రెస్ క్లబ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.

## కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు

**-నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి చిల్లపల్లి శ్రీనివాసరావు**



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** విద్యార్థులు చిన్నతనం నుంచి కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి చిల్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఎదురుగా ఉన్న విజెపి అండ్ డి ఎల్ బి డిగ్రీ కాలేజి ఫంక్షన్ హాల్ లో ఆదివారం నిర్మల జూనియర్ కాలేజ్ ఫేర్ వెల్ పార్టీ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుల్లో బాగా రాణించి ఉజ్వల భవిష్యత్తుకు బాట వేసుకుని గొప్పగా స్థిరపడాలన్నారు. తల్లిదండ్రుల ఆలోచనలతో విద్యను అభ్యసించి వారి ఆశయాలను నెరవేర్చాలని అన్నారు. నిర్మలా జూనియర్ కళాశాల డైరెక్టర్ వివి ప్రసాద్ మాట్లాడుతూ మంగళగిరి పరిసర ప్రాంతాల్లో నిర్మలా జూనియర్ కళాశాల స్థాపించి వేలమంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడం జరిగిందని అన్నారు. అదేవిధంగా డిగ్రీ కళాశాల, ఒకేషనల్ జూనియర్ కళాశాల, బాలాజీ జూనియర్ కళాశాల, తదితర కళాశాలల ద్వారా లక్షలాది మందికి విద్యనభ్యసిస్తున్నారని తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన టాపర్లకు, క్రీడల్లో రాణించిన క్రీడాకారులకు జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు చేతుల మీదుగా జ్ఞాపికలను అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో విజేపీ అండ్ డి ఎల్ బి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డి శ్రీనివాసరావు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ వివి జవహర్లాల్, మనోజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## సెప్టిక్ ట్యాంకర్ ఢీకొని వృద్ధురాలు మృతి



**గుంటూరు క్రైమ్, మేజర్ న్యూస్ :** సెప్టిక్ ట్యాంక్ ఢీకొని వృద్ధురాలు మృతి చెందిన ఘటన ఆదివారం చోటు చేసుకుంది. ట్రాఫిక్ సిఐ సింగయ్య తెలిపిన వివరాలు ప్రకారం దంట కమల (70) పట్టాభిపురం రెండో లైన్ సాయి సునంద అపార్ట్మెంట్లో నివాసం ఉంటుంది. ఆదివారం ఉదయం శ్యామల నగర్ పెట్రోల్ బంక్ ఎదురుగా రోడ్డుపై నడుచుకుంటూ వెళుతున్న కమలను అదే పెట్రోల్ బంక్‌లో పెట్రోల్ నిప్పుకొని వస్తున్న సెప్టిక్ ట్యాంక్ ఢీకొట్టింది. దీంతో కమల అక్కడికక్కడే మృతి చెందగా డ్రైవర్ పరారైనట్లు సింగయ్య తెలిపారు. మృతదేహాన్ని రుద్ర ట్రస్ట్ ద్వారా గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, వృద్ధురాలి మరిది కృష్ణ ప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# నీతి అయోగ్ నివేదికలో అట్టడుగున ఆంధ్రప్రదేశ్

**డాక్టర్ పివి రమేష్, విశ్రాంత ఐఏఎస్**




**గుంటూరు మేజర్ న్యూస్ :** నీతి అయోగ్ ఫిస్కల్ హెల్త్ ఇండెక్స్ లో 18 రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ 17వ స్థానంలో ఉందని ప్రముఖ ఆర్థిక నిపుణులు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పూర్వ స్పెషల్ చీఫ్ సెక్రటరి డాక్టర్ పి.వి. రమేష్ పేర్కొన్నారు. జనచైతన్య వేదిక ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 11 గంటలకు గుంటూరులోని జనచైతన్య వేదిక హాలులో ఆంధ్రలో ఆర్థిక సంక్షోభాన్ని అధిగమించేదెలా? అనే అంశంపై జరిగిన చర్చా గోష్టిలో ప్రధాన వక్తగా డాక్టర్ పి.వి. రమేష్ పాల్గొని ప్రసంగించారు. ఆర్థిక ఆరోగ్య స్థితిపై నీతి అయోగ్ ఇచ్చిన నివేదిక ఆంధ్రప్రదేశ్ అప్పుల సూచికలో అగ్రస్థానంలో ఉందని, అప్పులు తీర్చే విషయంలో జీరో మార్కులు ఇచ్చిందని తెలిపారు. 2014 నుండి 2023 వరకు ఆంధ్రప్రదేశ్ ప్రతి ఏటా 20 శాతం అదనంగా అప్పులు చేయాల్సి వచ్చిందని మరోవైపు వచ్చే రాబడి ప్రతి ఏటా 6 శాతం వరకు తగ్గుతూ వచ్చిందన్నారు. గత 10 సంవత్సరాలలో రాష్ట్ర బడ్జెట్‌లో పెట్టుబడి వ్యయం 4శాతానికే పరిమితమైందన్నారు. సదుద్దేశంతో ఏర్పాటుచేసిన సి ఎఫ్ ఎం ఎస్ విధానం దారి తప్పి అనుయాయులకు లబ్ది చేకూర్చేలా మారిందన్నారు. ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక రాజకీయ సంక్షోభాలతో ఆంధ్రప్రదేశ్ కొట్టుమిట్టాడు తుందన్నారు. ప్రధాన రాజకీయ పార్టీలు ఏక వ్యక్తి కంపెనీగా మారుతూ ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేశాయన్నారు. ప్రస్తుతం దిగజారిన వ్యవస్థలో ప్రజలను కుల, మత, ప్రాంతాలవారీగా విభజించే విష సాంప్రదాయాన్ని ప్రధాన రాజకీయ పార్టీలు ప్రోత్సహిస్తున్నాయని, ప్రజలను ఐక్యం చేయకపోగా విభజించి రాజకీయ ప్రయోజనాలు పొందుతున్నాయన్నారు. ప్రజలలో మార్పు, చైతన్యాన్ని తీసుకుని వచ్చే సందేశాత్మక చిత్రాలు తెలుగులో రావడం లేదని, తమిళ, మలయాళ చిత్రాలను స్ఫూర్తిగా తీసుకొని సాంస్కృతిక చైతన్యాన్ని తీసుకురావాలన్నారు. లక్షలాది కోట్ల రూపాయల బ్యాంకు రుణాలను ఎగవేస్తూ బిలినీయర్లగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ మంత్రివర్యులు డొక్కా మాణిక్య వరప్రసాద్ ప్రసంగిస్తూ ప్రధాన పార్టీలు గెలుపు కోసం ఉచితాలను ప్రజలు అడగకుండానే ప్రకటిస్తున్నారని అన్నారు. నాణ్యమైన విద్య,వైద్యం, ఉపాధిలను మాత్రమే ప్రజలు కోరుకుంటున్నారని, ఉచితా లను కాదని వివరించారు. రాష్ట్రాలు ఇస్తున్న ఉచితా లను నిత్యం విమర్శించే బిజెపి ప్రభుత్వం ఇటీవల జరిగిన ఢిల్లీ ఎన్నికలలో అంతకుమించి ఉచితాలను ప్రకటించడం ద్వంద్వ నీతికి నిదర్శనం అన్నారు. చర్చా గోష్టికి అధ్యక్షత వహించిన జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్ అప్పుల ఊబిలో కూరుక పోయిందని, అప్పులు తీర్చడానికి అప్పులు చేసే స్థితికి చేరుకుందన్నారు. నీటిపారుదల ప్రాజెక్టులు పాలకులకు అవినీతి పారుదల ప్రాజెక్టులుగా మారుతున్నాయని, ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న 31 నీటిపారుదల ప్రాజెక్టులను తక్షణమే పూర్తి చేయాలని తద్వారానే సంపద సృష్టి జరుగుతుందన్నారు. 80 వేల కోట్ల రూపాయలు అప్పు తెచ్చి గోదావరి బనకచర్ల ప్రాజెక్టు ను రూపొందించటం అనవసరమన్నారు. ఇది మరో కాళేశ్వరం ప్రాజెక్టుగా మారకూడదన్నారు. విద్యుత్ ప్రాజెక్టులలో జరుగుతున్న కుంభకోణాలపై అదాని, షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ లపై విచారణ జరగాలన్నారు. తణుకు కు చెందిన స్వాతి కన్స్ట్రక్షన్ కాంట్రాక్టర్ కెవిఎస్ బుచ్చిరాయుడు మాట్లాడుతూ వేలాది కోట్ల రూపాయలు కాంట్రాక్టర్లు కు ప్రభుత్వం బాకీ పడి ఉందని, తక్షణమే చెల్లిస్తే అభివృద్ధి పనులు కొనసాగుతా యన్నారు. వివక్షతకు తావు లేకుండా క్రమ పద్ధతిలో చెల్లింపులు జరగాలని అన్నారు. పరిశ్రమల శాఖ పూర్వ అడిషనల్ డైరెక్టర్ ఎ.వి. పటేల్ ప్రసంగిస్తూ పౌర సమాజం బలోపేతం కావాలని, ప్రజలను చైతన్య వంతులను చేయాలన్నారు. ఈ చర్చా గోష్టిలో నేస్తం సహ వ్యవస్థాపకులు టి. ధనుంజయ రెడ్డి, రాజ్యాంగ చర్చా వేదిక కార్యదర్శి అవదానుల హరి, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పరమేశ్వర రెడ్డి, ఎగుమతుల విభాగ పూర్వ జాయింట్ డైరెక్టర్ జిఎస్ రావు తదితరులు ప్రసంగించారు.

## హిందూ ఫార్మసీ కళాశాల ప్రొఫెసర్ శివజ్యోతికి డాక్టరేట్ ప్రదానం



**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాల ఫార్మా సుటికల్ బయో టెక్నాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్, విభాగాధిపతి జొన్నా శివజ్యోతికి జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం హైదరాబాద్ డాక్టరేట్ ప్రదానం చేసిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం శనివారం మీడియా ప్రకటనలో తెలిపారు. నెల్లూరు స్వాతి కాలేజీ ఆఫ్ ఫార్మసీ రీసెర్చ్ డైరెక్టర్, ప్రొఫెసర్ డాక్టర్ కడింపాటి కిషోర్ కుమార్ పర్యవేక్షణలో "పుల్లులనేజ్ లాకేజ్ యొక్క సూక్ష్మజీవుల నుండి ఉత్పత్తి మరియు శుద్దీకరణ: జీవసంబంధమైన అనువర్తనాలు" అనే అంశం పై పరిశోధన చేసినందుకు డాక్టర్ లభించింది అన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, కళాశాల కార్యదర్శి డాక్టర్ ఎస్.మధుసూదనరావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ. ప్రత్యూష, ఫార్మా. డి. డైరెక్టర్ డాక్టర్ పి. సీతారామయ్య, సహచర అధ్యాపకులు, సిబ్బంది, డాక్టరేట్ సాధించిన జొన్నా శివజ్యోతికి అభినందనలు తెలియచేశారు.

## 18న జరిగే ఔట్‌సోర్సింగ్ కార్మికుల సదస్సును జయప్రదం చేయండి

**గుంటూరు నగరపాలక సంస్థ, మేజర్ న్యూస్ :** ఈనెల 18వ తేదీన రిజిస్టర్ ఆఫీసులోని రెవెన్యూ భవన్లో జరిగే ఔట్సోర్సింగ్ కార్మికుల సదస్సును జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంట్రాక్ట్/ ఔట్ సోర్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఈదులమూడి మధుబాబు పిలుపునిచ్చారు. కాంట్రాక్ట్/ ఔట్ సోర్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు రాష్ట్ర పర్యటనలో భాగంగా ఈనెల 18న గుంటూరు జిల్లా పర్యటిస్తారని ఆ పర్యటనలో భాగంగా రెవిన్యూ భవనంలో గుంటూరు జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయంలో, ప్రభుత్వ రంగ కార్యాలయాలలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులను చైతన్య పరిచే విధంగా సదస్సు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సదస్సు ముఖ్య ఉద్దేశం మన రాష్ట్ర ప్రభుత్వం ఔట్ సోర్సింగ్ కార్పొరేషన్ ను ఎత్తివేసి తిరిగి పాత పద్ధతిలోనే ఏజెన్సీలకు అప్పజెప్ప డానికి మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించడం జరిగిందని ఈ విధానం అమలయితే ఔట్ సోర్సింగ్ కార్మికులందరినీ ఆ ఏజెన్సీల వారు కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయరని అలాగే పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు కూడా అమలు చేయరని ఇప్పటికే ఈ విషయంపై ఏపీ జెఏసి అమరావతి రాష్ట్ర అధ్యక్షులు గౌరవనీయులు బొప్పరాజు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రాష్ట్ర చీఫ్ సెక్రటరీ ని ఆ సంఘానికి అనుబంధంగా ఉన్న కాంటాక్ట్/ ఔట్ సోర్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు సుమన్, అల్లం సురేష్ , సంపత్, రమణ కలిసి



వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఈ సందర్భంగా బొప్పరాజు మాట్లాడుతూ ఔట్ సోర్సింగ్ కార్పొరేషన్ తీసివేసే క్రమంలో అంతకంటే మెరుగైన వ్యవస్థను తీసుకు రావాలని సి ఎస్ ని కోరడం జరిగింది. అలాగే అవుట్సోర్సింగ్ కార్మికులకు హెచ్ఆర్ పాలసీని తీసుకురావాలని, అలాగే సీనియారిటీని బట్టి ఇంక్రిమెంట్లు ఇవ్వాలని సి ఎస్ ని కోరడం జరిగింది. ఈ విషయాలపై కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను చైతన్యపరిచే దిశగా 18వ తేదీ రెవెన్యూ భవన్లో సదస్సు నిర్వహించడం జరుగుతుందని ఈ సదస్సుకు పెద్ద ఎత్తున కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులు పాల్గొని ఈ సదస్సును జయప్రదం చేయాలని మధుబాబు పిలుపునిచ్చారు.

# ప్రజాపక్షమో... ప్రభుత్వ పక్షమో తెలుసుకోండి..







(మొదటి పేజీ తరువాయి)

అంటున్నారు. నలుగురిలో కలిసిపోతూ అతి సాధారణ వ్యక్తుల గ్రూపు సమావేశాలు, ఇందాక కూడా కోటిచోట తన వాయిస్ వినిపించే కార్యక్రమాన్ని వినూత్న రీతిలో చేపట్టారు . సాధారణ పౌరుడిలా రోడ్లపైన టి కాచు కునే బండ్ల వద్దకు వెళ్లి టీ తాగుతూ.. కొత్త తరహాలో తన ప్రచార శైలితో ముందుకు వెళ్తున్నారు. కోట్లకు పడగలెత్తిన అభ్యర్థుల నడుమ ప్రజాబలంతో వామపక్ష అభ్యర్థిగా ఉద్యోగుల అండదండలే ఆసరాగా డబ్బులు వెదజల్లే కార్యక్రమాలకు దూరంగా అత్యంత సాధారణమైన పద్ధతిలో చేస్తున్న ప్రచారం ప్రజలను ఆకట్టుకుంటుంది. ఔరా.. ఇతనేనా లక్ష్మణరావు అంటే... వాహనాల బారులు లేవు.. మంది మార్బలముతో హంగామా లేదు. పెద్దపెద్ద హొటల్లలో సమావేశాలు లేవు. ఇటువంటి నాయకులు కదా గెలిపిస్తే మనకు మంచి జరిగేది అంటూ లక్ష్మణరావు ఎన్నికల ప్రచారం చేయడం గమనించిన ప్రతి ఒక్కరూ చర్చించుకుంటున్నారు. చాప కింద నీరుల ప్రచారంలో తనదైన శైలిని అవలంబిస్తూ ఎక్కడ ఆర్భాటాలకు తావివ్వకుండా, ప్రతి ఒక్కరినే కలిసి ఓటు అడగడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారు.

**మంచి చేస్తానని నమ్మకం ఉంటేనే ఓటు వేయండి...**

మంచి చేసి ఉంటేనే ఓటు వేయండి.. మంచి చేస్తాను అని నమ్మకం ఉంటేనే ఓటు వేయండి అని ధైర్యంగా చెప్పడంతోపాటు ఇచ్చిన మాట కోసం లాటిలకు వేరవకుండా జైళ్లకు భయపడకుండా .. పంచభక్ష పరమాన్నాలను ఆశించకుండా.. నడి ఎండలో సైతం ఎన్నికల ప్రచారం జరుగుతున్న తీరు ఓటర్లను ఆలోచింపజేస్తుంది. ఇటువంటి వ్యక్తులు కదా మనకు కావలసింది... ఈయనకు కదా మన ఓటు వేయాల్సింది.. ఇటువంటి వారిని కదా మనం చట్టసభకు పంపించాల్సిందే.. అంటూ సామాన్య ప్రజలే చర్చించుకునే స్థాయిలో ఎన్నికల రణక్షేత్రంలో దూసుకుపోతున్నారు లక్ష్మణరావు. మొహమాటానికో, పలువురు అభ్యర్థులు చెప్పే ఆశలకో, పార్టీలపరంగా ఆలోచిపడకుండా ఏ ప్రభుత్వంలోనైనా పోరాడే తత్వం కలిగిన వ్యక్తిని మనం ఎన్నుకోవాలి అంటూ ఎవరికివారుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న తీరు అద్భుతం. ప్రలోభాలకు లోంగని వ్యక్తి, అన్నా అని వస్తే ఎంతటి సమస్యనైనా ఎంత దూరమైనా ముందుకు వెళ్లగలిగే వ్యక్తి, సౌమ్యుడు, విద్యావేత్త, మేధావి, రచయిత, సమస్యల పట్ల అవగాహన కలిగిన వ్యక్తి, ప్రజాస్వామ్యం పరిరక్షణ పట్ల బాధ్యత కలిగిన వ్యక్తి, అన్యాయాన్ని సహించిన వ్యక్తి, అక్రమాలకు వంట పాడని వ్యక్తిగా ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నిలబడిన ఎమ్మెల్సీ అభ్యర్థిలక్ష్మణరావు కు ప్రజాబలం, ఉద్యోగుల బలం రోజురోజుకు పెరుగుతుంది. కన్నులు చెదిరిపోయేలా మేళ తాళాలతో, భారీ జన సందోహంతో భారీ వాహనాల ర్యాలీలతో ఆర్భాటపు ఆహ్వానం లేకపోయినా తనదైన శైలిలో సాధారణ వ్యక్తుల అందరిలో కలిసిపోతూ నవ్వుతూ నవ్విస్తూ ప్రజా సమస్యలను చర్చించుకుంటూ ప్రభుత్వ పోకడలపై చర్చిస్తూ ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి భవిష్యత్తులో తీసుకోబోయే పోరాట రూపాలను, సాధించుకోవాల్సిన హక్కులను వివరిస్తూ సాధారణ పౌరుడు లాగానే ఎమ్మెల్సీ అభ్యర్దిగా లక్ష్మణరావు ప్రచారం ప్రజాక్షేత్రంలో దావనముల విస్తరిస్తోంది. విజ్ఞులైన మేధావులు, విద్యావేత్తలు ఉద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు వాస్తవ పరిస్థితులు అర్థం చేసుకొని ప్రజాక్షేత్రంలో ప్రజల కోసం నిలబడే నాయకుని ఈ ఎన్నికల్లో ఎన్నుకుంటారని, అటువంటి నాయకుడే గుంటూరు కృష్ణా జిల్లాలో ఎమ్మెల్సీ అభ్యర్థి కేసు లక్ష్మణరావు అని అందరూ చర్చించుకుంటున్నారు. తాను ఎవరిని విమర్శించేది లేదని, తాను చేసిన పోరాటాలు భవిష్యత్తులో తీసుకోబోయే చర్యల గురించి మాత్రమే వివరిస్తానని సౌమ్యంగా చెబుతూ కలుపుకుంటూ, తనకోసం విధులు ఉద్యోగాలు ఉపాధి కోల్పోయి తన ప్రచారంలో పాల్గొనవద్దని హితవు పలుకుతూ సందర్భం వచ్చినప్పుడు, ఓటు వేయాల్సి వచ్చినప్పుడు సరే నీ వ్యక్తిని ఎన్నుకోవాలని లక్ష్మణరావు ప్రజానీకానికి పిలుపునిస్తున్నారు. గత మూడు పర్యాయాలుగా ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పార్టీలకు అతీతంగా ప్రభుత్వంపై పోరాటం చేస్తూ ఓటమిని ఎరుగని నాయకునిగా ప్రజల కోసం జీవితాన్ని బలంగా పెట్టి ప్రజాసేవకే అంకితమైన లక్ష్మణరావును గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాలు ముక్తకంఠంతో చెబుతున్నాయి.









# జీజీహెచ్‌లో జీబీఎస్ ప్రమాద ఘంటికలు

(మొదటి పేజీ తరువాయి)

చికిత్స పొందుతున్న బాధితురాలు ఇవాళ సాయంత్రం కన్నుమూసింది. కమలమ్మ మృతిని గుంటూరు జీజీహెచ్ సూపరింటెండెంట్ రమణ యశస్వి ధ్రువీకరించారు. అరుదుగా లక్షమందిలో ఒకరిద్దరికే వచ్చే జీబీఎస్ అనే నరాల సంబంధిత వ్యాధి కేసులు ఏపీలో ఇటీవల ఒక్కసారిగా పెరగడం ఆందోళన కలిగిస్తోంది. గుంటూరు ప్రభుత్వాసుపత్రికి (జీజీహెచ్) ఈ నెల 11న ఒక్కరోజే ఏడు కేసులు వచ్చాయి. ఏలూరు, ప్రకాశం, పల్నాడు జిల్లాల నుంచి నలుగురు, గుంటూరు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి ముగ్గురు ఈ వ్యాధి లక్షణాలతో ఆస్పత్రిలో చేరారు. వారిలో ఇద్దరు వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నారు. అదే వ్యాధితో కాకినాడలో ఇటీవల ఇద్దరు చేరారు. ప్రస్తుతం రాష్ట్రంలోని ప్రభుత్వాసుపత్రుల్లో ఈ వ్యాధితో 17 మంది చికిత్స పొందుతున్నారు. ఇది అంటువ్యాధి కాకపోయినా... అప్రమత్తంగా ఉండాల్సినదే. ఇది ఒకరకంగా పక్షవాతం లాంటిదే. చాలావరకు ఇతరత్రా ఇన్‌ఫెక్షన్లు వచ్చినవారికే మొదలవుతుంది. వ్యాధి తీవ్రమైతే కండరాలు చచ్చుబడతాయి. వ్యాధి లక్షణాల్ని సకాలంలో గుర్తించి చికిత్స పొందితే ప్రమాదకరం కాకముందే నయం చేయవచ్చు. ముఖ్యంగా కలుషితమైన నీరు, ఆహారం ద్వారా ఇది వ్యాపిస్తుంది. పెద్దవారికే వచ్చే ఈ వ్యాధి.. ఇప్పుడు పిల్లలు, శిశువులకూ సోకడం ఆందోళన కలిగిస్తోంది.

**ప్రాణాంతకం కాదు గానీ..**

ఈ వ్యాధి ప్రాణాంతకం కాకపోయినా... సకాలంలో గుర్తించి చికిత్స పొందకపోతే ప్రమాదం సంభవిస్తుంది. ఇతర ఇన్‌ఫెక్షన్లు వచ్చినా, కలుషితమైన నీరు, ఆహారం తీసుకున్నా, పెద్ద ఆపరేషన్లు



చేయించుకున్నా ఈ వ్యాధి సోకే అవకాశాలున్నాయి. దీన్ని ముందుగా నిరోధించలేం. కాళ్లు, చేతుల్లో బలహీనత కనిపిస్తే.. కొద్దివారాల ముందు విరేచనాలు, కడుపునొప్పి ఉన్నాయా అనేది చూడాలి. జీబీఎస్ లక్షణాలున్నాయని అనుమానిస్తే వెంటనే ఆసుపత్రిలో చేర్పించాలి. నర్వ్ కండక్షన్, ఎలక్ట్రోమయోగ్రఫీ, సీఎన్ఎఫ్, ఎంఆర్ఐ వంటి పరీక్షల ద్వారా... వ్యాధిని వైద్యులు నిర్ధారిస్తారు.

**వ్యాధి లక్షణాలు**

వేళ్లు, మడమలు, మణికట్టు వంటి చోట్ల సూదులతో పొడుస్తున్నట్లు అనిపించడం. కాళ్లలో మొదలైన బలహీనత పైకి విస్తరించడం, కాళ్ల నొప్పులు. కాళ్లు, చేతుల్లో తిమ్మిర్లు, మంటగా అనిపించడం, సరిగ్గా నడవలేకపోవడం, తూలడం, మెట్లు ఎక్కలేకపోవడం, నోరు వంకరపోవడం, మాట్లాడడం, నమలడం, మింగడంలో ఇబ్బంది, మెడ నిలబడకపోవడం, ముఖ కండరాల్లో కదలిక లేకపోవడం, ఒకటికి రెండు దృశ్యాలు కనిపించడం. కళ్లు కదిలించలేకపోవడం, పూర్తిగా మూయలేకపోవడం, వ్యాధి తీవ్రమైతే శ్వాస తీసుకోవడంలోనూ ఇబ్బంది అవుతుంది. వారికి వెంటిలేటర్‌పై చికిత్స అందించాలి.

కొందరిలో గుండె వేగం అస్తవ్యస్తమవడం, రక్తపోటులో హెచ్చుతగ్గులు సంభవిస్తాయి. కొందరిలో అరుదుగా విపరీతంగా చెమటలు పడతాయి.

**నివారణ చర్యలు ఇవీ..**

కాచి, వడబోసిన నీళ్లను తాగాలి. కూరగాయలు, పళ్లు ఒకటికి రెండుసార్లు శుభ్రంగా కడిగాకే వాడాలి. మాంసం లాంటి పదార్థాల్ని 75 డిగ్రీల సెంటీగ్రేడ్ వద్ద పూర్తిగా ఉడికేలా వండుకోవాలి. పచ్చిగుడ్లు తినకూడదు. చేపలు, రొయ్యలు, పీతలనూ పూర్తిగా ఉడికించి తినాలి. వంట చేసేటప్పుడు, భోజనం చేసేముందు, మలవిసర్జన తర్వాత చేతులు శుభ్రంగా ఉంచుకోవాలి

# ప్రజారోగ్యానికి భంగం కల్గించే వారిపై కఠిన చర్యలు



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :** గుంటూరు నగరంలో ప్రజారోగ్యానికి భంగం కల్గించే వారిపై కఠిన చర్యలు తప్పవని, ప్రజారోగ్యం దృష్ట్యా ప్రతి ఒక్కరూ కేటాయించిన పారిశుధ్య పనులకు ముందస్తు అనుమతులు లేకుండా గైర్హాజరు అయితే ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆదివారం నగరంలో పారిశుధ్య పనులు నిర్వహించే కార్మికులు ఎక్కువ మంది ముందస్తు అనుమతులు లేకుండా విధులకు గైర్హాజరు కావడం తమ దృష్టికి వచ్చిందని, కార్మికులను ప్రలోభపెట్టి ప్రజారోగ్యానికి భంగం కల్గించడానికి కొంత మంది అనధికార వ్యక్తులు ప్రేరేపిస్తున్నారన్నారు. గైర్హాజరైన కార్మికులకు ఆబ్సేంట్ మార్క్ చేయాలని ఇన్స్పెక్టర్లను ఆదేశించామన్నారు. ఆదివారం నగర ప్రజల నుండి పారిశుధ్య సమస్యలపై అనేక ఫిర్యాదులు అందాయని, నగర ప్రజల ఆరోగ్యానికి మెరుగైన పారిశుధ్యం కీలకమని, అటువంటి పారిశుధ్య పనులను ఆటంకం చేసే వారిపై తక్షణం విచారణ చేయిస్తున్నామన్నారు. విచారణ అనంతరం జిఎంసి కార్మికులు అయితే వారిపై క్రమశిక్షణ చర్యలు, అనధికార వ్యక్తులు అయితే వారిపై చట్టపరంగా పోలీస్ కేసులు నమోదు చేయిస్తామని స్పష్టం చేశారు. నగరపాలక సంస్థలో విధులు నిర్వహించే కార్మికులకు ఆప్కాస్ ద్వారా జీతాలు చెల్లించడం జరుగుతుందని, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ప్రతి నెల 3వ శుక్రవారం ప్రత్యేక గ్రీవెన్స్ ద్వారా నేరుగా కమిషనర్ దృష్టికి తెచ్చే అవకాశం కల్పించామని తెలిపారు. కార్మికులు క్షేత్ర స్థాయిలో లేదా కార్యలయం నుండి తాము ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకురావచ్చన్నారు. అలా కాకుండా ఎటువంటి అనుమనుతులు, సమాచారం లేకుండా విధులకు గైర్హాజరు అయ్యే కార్మికులను ఆప్కాస్ నుండి తొలగించి, కొత్త వారిని తీసుకోవడానికి కూడా వెనుకాడబోమని స్పష్టం చేశారు.

## తాడేపల్లిలో ఫ్రెండ్లీ పోలీస్ కార్యక్రమం



**తాడేపల్లి, మేజర్ న్యూస్ :** నార్త్ సబ్ డివిజన్ డీఎస్పీ మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం తాడేపల్లి సీఐ కళ్యాణ్ రాజు తన సిబ్బందితో ఫ్రెండ్లీ పోలీస్ కార్యక్రమం నిర్వహించారు. నులకపేట రాజీవ్ కాలనీలో నివసిస్తున్న స్థానిక ప్రజలతో సీఐ ముఖాముఖిగా మాట్లాడారు. పరిసర ప్రాంతాలలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే తమకు సమాచారం అందించాలని కోరారు. అనంతరం నులకపేట, బోటు యార్డు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. స్మశాన వాటికలో మద్యం సేవిస్తున్న వారిని గుర్తించి కౌన్సెలింగ్ ఇచ్చారు. ఇంకోసారి బహిరంగంగా మద్యం సేవిస్తూ పట్టుబడితే కేసులు నమోదు చేస్తామని సీఐ కళ్యాణ్ రాజు హెచ్చరించారు.

## ఘనంగా శ్రీ కృష్ణదేవరాయలు జయంతి



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** శ్రీ కృష్ణ దేవరాయల జయంతిని పురస్కరించుకొని కృష్ణరాయ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం కార్యక్రమాన్ని నిర్వహించారు.నగరంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం ఎదుట గల రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు కళావేదిక ఆవరణలో గల కృష్ణదేవరాయలు విగ్రహానికి పూల మాలలు వేశారు. ఈ సందర్భంగా నరసింహ కృష్ణరాయ వెల్ఫేట్ ట్రస్ట్ సభ్యులు వేరుకొండ వెంకటరమణ, వల్ల శెట్టి నాగేశ్వరరావు లు శ్రీకృష్ణదేవరాయలు చేసిన సేవలను స్మరించుకుని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బాణాల నాగేశ్వరరావు, గాదె నాగేంద్రం, గాజుల రామ మోహన్ రావు, సిహెచ్ వెంకటేశ్వర్లు,రంజిశెట్టి శ్రావణ్,పసుపులేటి విజయ్ కుమార్, ఎం గురునాథం, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా మెడికల్ క్యాంపులో మెరుగైన వైద్యం

- లలితా సూపర్ స్పెషాలిటీస్ హాస్పటల్
- మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రాఘవశర్మ



**గుంటూరు మేజర్ న్యూస్ :** కార్పొరేట్ సామాజిక బాధ్యత క్రింద లలితా సూపర్ స్పెషాలిటీస్ హాస్పటల్ గుంటూరు వారిచే చేపడుతున్న ఉచిత మెగా మెడికెల్ క్యాంపు లలో భాగంగా ఆదివారం తాడికొండ గ్రామం, మండలం నందు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు మండూరు నవాబు ఇంటి వద్ద ఉచిత మెగా మెడికెల్ క్యాంపు ను నిర్వహించారు. ఈ క్యాంపు ను 200 మందికి పైగా ప్రజలు సద్వినియోగం చేసుకున్నారని లలిత హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రాఘవశర్మ తెలిపారు. ఈ క్యాంపును కార్డియాలజీ, న్యూరాలజి, ఆప్తమలజీ, జనరల్ సర్జరీ, విభగాల నందు నిర్వహించారు. ఈ క్యాంపు లో ఉచితంగా బి .పి , షుగరు పరీక్షలు, ఈసీజీ , ఎకో కార్డియోగ్రామ్, కంటి పరీక్షలు, కార్డియాలజీ కన్సల్టేషన్, న్యూరాలజి కన్సల్టేషన్, ఆప్తమలజీ కన్సల్టేషన్ సేవలను అందించి, గుండె, నరాలు సంబంధిత జబ్బలు గురించి వివరించి, సలహాలు - సూచనలు తెలియచేసారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ క్యాంపులో కంటి వైద్య నిప్రణులు డాక్టర్ బైరపనేని విజయ బాబు, జనరల్ సర్జన్ డాక్టర్ ఉమా శంకర్ , న్యూరాలజిస్ట్ డాక్టర్ యస్వంత్ , కార్డియాలజిస్ట్ డాక్టర్ సంగ్రామ్ సింగ్ , తాడికొండ గ్రామా పెద్దలు మండూరు మస్తాన్, మండూరు అక్బర్, నర్సింగ్ స్టాఫ్, పారామెడికల్ స్టాఫ్, హాస్పిటల్ సిబ్బంది, నర్సింగ్ కాలేజ్ స్టూడెంట్స్ మెదలగు వారు పాల్గొన్నారు.

# సొంత ఇంటి కల సాకారం...

## గఫూర్ ను అభినందించిన ఎమ్మెల్సీ ఏసురత్నం దంపతులు



**గుంటూరు మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరి జీవితంలో సొంత ఇంటి కల నెరవేర్చుకోవడం చాలా ప్రథమ కర్తవ్యం ఉంటుందని అటువంటి కలల సౌధాన్ని దాటి సొంత ఇంటి కలను చిన్న వయసులోనే నిర్మించుకుని నెరవేర్చుకున్న గఫూర్ అభినందనీయుడని ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం దంపతులు గఫూర్ ను అభినందించారు. చాలాకాలంగా ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం నమ్ముకుని ఆయన వెంట నడుస్తూ ఆయనకే వాహన చోదకుడిగా సేవలందిస్తూ అన్నింటా నేనున్నానంటూ చేదోడు వాదోడుగా ఉండే గఫూర్ పేరచర్లలోనే కొత్తగా నిర్మించుకున్న నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి ఆదివారం అతిధులుగా ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసు రత్నం 25 డివిజన్ కార్పొరేటర్ చంద్రగిరి కరుణ కుమారి లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఏ నాయకుడైన నమ్ముకున్న వారి కోసం, వారి కలలను సాకారం చేయడం కోసం, ఖర్చుకు వెనకాడకుండా వెన్నుదన్నుగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. గఫూర్ కుటుంబం తన కుటుంబంతో సమానమని, తన సొంత మనిషిలాగే ఎప్పుడు చూస్తుంటానని వారి కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. కార్యకర్తలకు కష్టం వస్తే చూస్తూ ఊరుకుండి పోయే నాయకుడిని కానని కార్యకర్తలకు అనతి కాలంలోనే ఆర్థికంగా అభివృద్ధి పరిచేలా తన వంతు సహాయ సహకారాలు తన వారి కోసం ఎప్పుడూ అందిస్తుంటానని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. గఫూర్ కుటుంబాన్ని ఆశీర్వదించిన వారిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా పని చేసిన ప్రభు, గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని 34 వడివిజన్ ప్రెసిడెంట్ పటాన్ సైదా ఖాన్ , వైసీపీ యువ నాయకులు తోట వెంకటేష్, వేదాద్రి రాజు, వైసీపీ నాయకులు, ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం సన్నిహితులు వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# మృతుని కుటుంబానికి రూ.10వేల ఆర్థికసాయం అందజేత

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** ప్రమాదవశాత్తూ మృతిచెందిన కార్మికుడి కుటుంబానికి జనసేన నాయకులు రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెంకు చెందిన కోడి ఏడుకొండలు అనే కార్మికుడు శనివారం సరుకు లోడు ఎత్తే పనిలో నిమగ్నమై ప్రమాదవశాత్తూ క్రింద పడటంతో తీవ్ర గాయాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు సూచనల మేరకు పల్లెటూరి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జొన్నా రాజేష్ మృతుడు ఏడుకొండలు కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 10వేల ఆర్థిక సాయం అందజేశారు.మృతుని కుటుంబానికి ప్రమాద భీమా పరిహార నగదు మంజూరయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. జనసేన నాయకులు లేళ్ల సాయి నందన్, బత్తినేని అంజయ్య,ఆకుల అజయ్ బాబు, పావని, చైతన్య తదితరులు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో ఉన్నారు.



# పవన్ కళ్యాణ్ స్వపక్షంలో విపక్ష పాత్ర పోషిస్తున్నారు

- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను గెలిపించాలి
- జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి చిల్లపల్లి శ్రీనివాసరావు




**తాడేపల్లి,మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేనాని పవన్ కళ్యాణ్ స్వపక్షంలో విపక్ష పాత్ర పోషిస్తున్నారని జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జి, ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఏపీ ఎం ఎస్ ఐ డి సి) చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు అన్నారు.ఆదివారం మధ్యాహ్నం తాడేపల్లి ప్రెస్ క్లబ్ కు వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో జనసేన -బిజెపి బలపరిచిన ఆలపాటి రాజేంద్రప్రసాద్ కూటమి అభ్యర్థిగా బరిలోకి దిగుతున్నారని అన్నారు. ఆయనను గెలిపించాలని, కూటమిలో ఏ విధమైన విభేదాలు లేవని స్పష్టం చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో యువత తమ వెంటే ఉన్నారని ఆయన పేర్కొన్నారు. గత వైసీపీ హయాంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధిలో 20 సంవత్సరాల పాటు వెనక్కు వెళ్లిందని చిల్లపల్లి విమర్శించారు. నిరుద్యోగాన్ని పారద్రోలాలి అంటే కొత్త ఉద్యోగాలను సృష్టించాలని, పరిశ్రమలను నెలకొల్పాలని ఆ దిశగా మంత్రి నారా లోకేష్ అడుగులు వేస్తున్నారని తెలిపారు.వీటిని దృష్టిలో పెట్టుకొని కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు మద్దతు ఇచ్చి గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ తాడేపల్లి పట్టణ, మండల అధ్యక్షులు అంబటి తిరుపతిరావు, సామల నాగేశ్వరరావు, గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి బడే కోమలి, జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ నాయకులు జొన్న రాజేష్, చిట్టెం అవినాష్ నాయకులు దినేష్ చక్రవర్తి, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పర్వతం మధు తదితరులు పాల్గొన్నారు.

## మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఆలపాటిని గెలిపించాలి



**తెనాలి, మేజర్ న్యూస్ :** కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని టీడీపీ పట్టణ అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్ కోరారు. ది కాకతీయ కోపరేటివ్ సొసైటీ బ్యాంకు ఉద్యోగుల సమావేశం బ్యాంకు చైర్మన్ డి.ఎల్.కాంతారావు అధ్యక్షతన ఆదివారం కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటిని గెలిపించుకోవాల్సిన అవశ్యకతను వివరించారు. ఆయన గెలుపుకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో బ్యాంకు వైస్ చైర్మన్ గ్రంధి చంద్రమౌళి, డైరెక్టర్లు షేక్ ఖలీల్, కఠారి వాసుదేవనాయుడు, దావులూరి చంద్రశేఖర్, బ్రహ్మచారి, వేదాంతం సుబ్రహ్మణ్య శాస్త్రి, సిబ్బంది పాల్గొన్నారు.

## పవర్ లిఫ్టింగ్ పోటీలు ప్రారంభం




**మంగళగిరి, మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కీ.శే. గుమ్మడి పుల్లేశ్వరరావు మెమోరియల్ గుంటూరు జిల్లా సబ్ జూనియర్ మాస్టర్స్ పవర్ లిఫ్టింగ్ పోటీలు ఆదివారం ప్రారంభమయ్యాయి. నగరంలోని వైష్ణవి కళ్యాణమండపం ఆవరణలో జరిగిన ఈ పోటీలను ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ , జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చిల్లపల్లి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పవర్ లిఫ్టింగ్ పోటీలతో దేహదారుఢ్యాన్ని పెంపొందించుకో వచ్చునని, మానసిక, శారీరక ఆరోగ్యం కలుగుతుందన్నారు గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సబ్ జూనియర్, జూనియర్, సీనియర్, మాస్టర్ పవర్ లిఫ్టింగ్, బెంచ్ ప్రెస్ (మెన్, ఉమెన్) జిల్లా స్థాయి పోటీలను నిర్వహిస్తున్నట్లు అధ్యక్షులు విజయభాస్కరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి షేక్ సంధాని, కోశాధికారి గుమ్మడి వెంకటేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ పద్మశాలి వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పర్వతం మధుసూదన్ రావు, జనసేన పార్టీ తాడేపల్లి మండలం అధ్యక్షులు సామల నాగేశ్వరావు, ఎంటీఎంసీ కార్యదర్శి షేక్ వజీర్ భాష, జనసేన నాయకులు గంజి చిరంజీవి, చిట్టెం అవినాష్, తిరుమలశెట్టి గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను గెలిపించాలి

## టీడీపీరాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు గ్రాడ్యుయేట్ ఓటర్లు మద్దతుగా నిలవాలని, మంచి వ్యక్తిని శాసనమండలిలోకి పంపితే ప్రజలకు మేలు జరుగుతుందని టీడీపీ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య పేర్కొన్నారు. ఆదివారం మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెంలో ఉమ్మడి కృష్ణా- గుంటూరు జిల్లాల పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేస్తూ జయసత్య విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఉపాధ్యాయులను అనేక ఇబ్బందులకు గురిచేసిందన్నారు. కనీసం జీతాలు కూడా ఒకటో తేదీకి అందించలేక పోయిందన్నారు. నాడు మద్యం దుకాణాల వద్ద ఉపాధ్యాయులకు విధులను కేటాయించిన పరిస్థితి ఉందని ఆమె గుర్తు చేశారు. యాప్ లతో ఉపాధ్యాయులను ఉక్కిరి బిక్కిరి చేసేవారని, పాఠశాలల్లో మరుగుదొడ్ల పరిశుభ్రత బాధ్యతవారిపై పెట్టి చులకనగా చూసేవారనన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితి మారిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఉపాధ్యాయులను గౌరవిస్తూ పాలన సాగిస్తున్నారని ఈ మంచి పరిపాలనలో మన ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజా గారిని భారీ మెజారిటీతో గెలిపిస్తే ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కా చేసుకోవడానికి కృషి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో అమరావతి జేఏసీ నాయకులు ఆకుల ఉమామహేశ్వర రావు, ఆకుల పానకాల రావు, గ్రామ పార్టీ అధ్యక్షులు నీలం అంకారావు, పాలకాయల శివనాగేశ్వరావు, కాపరౌతు సుందరయ్య, సాలిసురేష్, ఫిరోజ్ ఖాన్, ఆకుల అజయ్ బాబు రాజేశ్వరి, కర్నాటి సత్యనారాయణ, గడదాసు రంగారావు, శ్రీను, పావని, తదితరులు పాల్గొన్నారు.

# శిశుస్థన్యపాన ప్రాంగణం ప్రారంభం

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** నగరంలోని నృసింహ స్వామి దేవస్థాన ప్రాంగణంలో మంగళగిరి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శిశుస్తన్యపాన ప్రాంగణాన్ని రోటరీ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 3150 గవర్నర్ కె.శరత్ చౌదరి దంపతులు ఆదివారం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ మంగళగిరి రోటరీ క్లబ్ వారు రెండు గొప్ప ప్రాజెక్టులు చేపట్టడం అభినందనీయమన్నారు. నృసింహుని ఆలయ ఆవరణలో ఏర్పాటుచేసిన శిశుస్తన్యపాన ప్రాంగణం మహిళలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. అదే విధంగా ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు పదో తరగతి తర్వాత కెరీర్ గైడెన్స్ పుస్తకాలు, పోస్టర్లు అందించడం అభినందనీయమన్నారు మంగళగిరి రోటరీ క్లబ్ మూడేళ్లలో ఎంతో స్ఫూర్తిదాయకమైన ప్రాజెక్టులు చేపట్టి ఈ ప్రాంతంలో తమ రోటరీ పేరును నిలబెడుతున్నారని కొనియాడారు. అనంతరం చినకాకాని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలకు రోటరీ గవర్నర్ తోపాటు రోటరీ ప్రతినిధులు చేరుకుని. హైస్కూల్లో ఏర్పాటుచేసిన కెరీర్ గైడెన్స్ చార్టును ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో రోటరీ డిప్యూటీ గవర్నర్ పాటిబండ్ల శివరంజని, అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ వంశీకృష్ణ మాజేటి, మంగళగిరి రోటరీ క్లబ్ అధ్యక్షుడు గాజుల శ్రీనివాసరావు, కార్యదర్శి అందె మురళీమోహనరావు, కోశాధికారి వడ్లమూడి శ్రీనివాసరావు, పబ్లిక్ ఇమేజ్ కోచైర్మన్ అనిల్ చక్రవర్తి ఇసునూరు రొటేరియన్లు కందిమళ్ల స్వప్న, పారేపల్లి నిరంజన్ గుప్తా, కందుకూరి రాజ్ కుమార్, తుల్లిమిల్లి రామకృష్ణ, అందె రేవంత్ కుమార్, కొత్తరపు వేణు, కేవీఎస్ ప్రకాశరావు, కాపరౌతు సుందరయ్య, జొన్నాదుల భిక్షారావు, క్రాంతికుమార్, బట్టు నారాయణరావు, బట్టు వెంకటేశ్వరరావు, త్రిపురమల్లు సతీష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో 'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరునా కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు... పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777

## కె.ఎస్. లక్ష్మణరావును గెలిపించాలి



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** విద్యావేత్త,మేధావి, ప్రజా సమస్యల పరిష్కారంకోసం నిరంతరం శ్రమించే వ్యక్తి కెఎస్ లక్ష్మణరావు అని ఐద్వా నాయకురాలు ఎల్ రాధిక అన్నారు.ఆదివారం మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెం లోని ఇండస్ట్రీయల్ ఏరియా, శ్రీనగర్ కాలనీ లలో కెఎస్ లక్ష్మణరావు తరపున ప్రజా సంఘాల నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పట్టభద్రులను కలిసి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఐద్వా నాయకురాలు రాధిక మాట్లాడుతూ కెఎస్ లక్ష్మణరావు రాజకీయాలకతీతంగా ప్రజల్లో కలిసి మెలిగే వ్యక్తిని, ప్రజల కోసం నిత్యం పనిచేసే వ్యక్తి అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావు కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆమె ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు ఎ వీరవెంకయ్య, సిహెచ్ సత్యనారాయణ, అంతోని, చిరంజీవిరాజు, జి శ్రీనివాసరావు,ఎస్ రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## తాడేపల్లిలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



**తాడేపల్లి, మేజర్ న్యూస్ :** మంగళగిరి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి, ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ & ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు తాడేపల్లి పట్టణ అధ్యక్షులు అంబటి తిరుపతిరావు ఆధ్వర్యంలో ఆదివారం తాడేపల్లి 19 వార్డులోని కె ఎల్ రావు కాలనీ లో ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను మొదట ప్రాధాన్యత ఓటు వేసి విజయం చేకూర్చాలని కోరుతూ కరపత్రాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు జొన్న రాజేష్,19 వ వార్డు అధ్యక్షులు దినేష్ చక్రవర్తి,మేకా నాని,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ :** బైక్ అతివేగంగా నడిపి డివైడర్ను ఢీకొని యువకుడు మృతిచెందిన సందఘటన ఆదివారం మధ్యాహ్నం అరండల్పేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. వెస్ట్ ట్రాఫిక్ సిఐ సింగయ్య తెలిపిన ప్రకారం కొరటెపాడులో నివాసం ఉంటున్న చింత రాము (19) ప్రవేట్ డెంటల్ కేర్లో ల్యాబ్ టెక్నీషియన్గా పనిచేస్తున్నాడు. విధులు ముగించుకొని శంకర్ విలాస్ నుండి కొరిటిపాడు అతివేగంతో వస్తున్న రాము బైక్ అదుపు తప్పి బ్రాడీపేట బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ ఎదురు రోడ్డులోని డివైడర్ ను ఢీకొన్నాడు. దీంతో హెల్మెట్ లేని రాము తలకు తీవ్ర గాయాలైన అక్కడక్కడ మృతి చెందాడు. ఈ ఘటనపై వెస్ట్ ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఆత్మకూరులో ఐదు కిలోల బంగారం చోరీ





- బ్యాగు లాక్కొని పరారైన గుర్తు తెలియని దుండగులు
- పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితుడు
- దర్యాప్తు చేపట్టిన పోలీసులు

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి ఆత్మకూరు జాతీయ రహదారి అండర్ పాస్ వద్ద సుమారు రూ ఐదు కోట్ల విలువైన ఐదు కిలోల బంగారం చోరీ జరిగింది. గుర్తు తెలియని దుండగులు శనివారం రాత్రి ద్విచక్ర వాహనంపై వచ్చి బంగారు ఆభరణాల బ్యాగును దోచుకుని పారిపోయారు. సేకరించిన వివరాల మేరకు... నగరంలోని ఆంజనేయ కాలనీకి చెందిన దివి రాము విజయవాడలోని జైహింద్ కాంప్లెక్స్ లో డివిఆర్ జ్యువెలరీ షాప్ లో బంగారం వ్యాపారం చేస్తుంటాడు. ఈనేపద్యంలో శనివారం రాత్రి 10 గంటల సమయంలో షాప్ యజమాని తన షాపులో పని చేస్తున్న బంధువు దివి నాగరాజు అనే వ్యక్తికి సుమారు రూ. ఐదు కోట్ల విలువైన బంగారు ఆభరణాల బ్యాగును ఇచ్చి తన ఇంటిలో ఇవ్వమని చెప్పాడు. దీంతో నాగరాజు ద్విచక్ర వాహనంపై బంగారు ఆభరణాల బ్యాగును పెట్టుకుని అదే రోజు రాత్రి మంగళగిరి కి బయలుదేరాడు. మార్గమధ్యలోని ఆత్మకూరు అండర్ పాస్ వద్దకు వచ్చేసరికి ఇద్దరు గుర్తు తెలియని దుండగులు హెల్మెట్లు ధరించి స్కూటర్ పై వచ్చి నాగరాజు వద్ద ఉన్న బంగారు ఆభరణాల బ్యాగును లాక్కొని పారిపోయారు. దీంతో ఒక్కసారిగా నిర్ఘాంత పోయిన నాగరాజు మంగళగిరి రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. డీఎస్పీ మురళీకృష్ణ మంగళగిరి రూరల్, తాడేపల్లి సిఐలు వై శ్రీనివాసరావు, కళ్యాణ్ రాజు, మంగళగిరి రూరల్ ఎస్సై చిరుమామిళ్ల వెంకట్ తమ సిబ్బందితో చోరీ జరిగిన ప్రాంతానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు.

**చోరీ ఘటనపై పలు అనుమానాలు**

బంగారు ఆభరణాల చోరీ ఘటనపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. వాస్తవానికి ఐదు కోట్ల విలువ చేసే బంగారు ఆభరణాలను తగిన జాగ్రత్తలు తీసుకోకుండా కేవలం ద్విచక్ర వాహనంపై ఎందుకు పంపారు? అనే కోణంలో కూడా పోలీసులు ఆరాధిస్తున్నారు. వాస్తవానికి పెద్ద మొత్తంలో బంగారు ఆభరణాలు ఉన్నప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకొని కారులో ఇంటికి పంపిస్తుంటారు. ఐదు కోట్ల విలువైన బంగారు ఆభరణాలు ఉన్న బ్యాగును బంగారం దుకాణ యజమాని రాము తన బంధువైన నాగరాజుకు స్కూటీపై ఎలా పంపించారు? సరిగ్గా మంగళగిరి ప్రాంతానికి రాగానే గుర్తు తెలియని దుండగులు ద్విచక్ర వాహనంపై వచ్చి బ్యాగ్ లాక్కొని ఎలా పరారయ్యారు? దీని వెనుక ఉన్న మర్మం ఏమిటి అన్న కోణంలో కూడా పోలీసులు విచారిస్తున్నారు. షాపు నుండి బ్యాగులో ఆభరణాలు పంపేటప్పుడు ఎవరైనా గమనించి నాగరాజును వెంబడించి ఆత్మకూరు అండర్ పాస్ రోడ్డు వద్దకు రాగానే బంగారు ఆభరణాలను చోరీ చేసి పరారయ్యారా అనేది విచారణలో తేలాల్సి ఉంది. కాగా ఫిర్యాదు ఇచ్చిన దివి నాగరాజు ఫోన్ ను రూరల్ పోలీసులు స్వాధీనం చేసుకుని కాల్ డేటా పరిశీలిస్తున్నారు. గత కొన్ని రోజుల నుండి అతను ఎవరెవరికి ఫోన్లు చేశాడు అనేది ఆరా తీస్తున్నారు. ఈ భారీ చోరీ వెనుక కుట్రకోణం ఏమైనా ఉందా అని పోలీసులు ఆరా తీస్తున్నారు. కాగా ఇటీవల తన ఇంటిలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న మంగళగిరి పట్టణ మహిళా కానిస్టేబుల్ భర్త దివి నాగరాజు కావడం కొసమెరుపు. కాగా ఈ భారీ చోరీ ఘటనను ఛేధించే పనిలో జిల్లా పోలీస్ అధికారులు, యంత్రాంగం అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు చేస్తున్నారు.

# అద్దంకి - నార్కెట్పల్లి రోడ్డుపై ఘోర ప్రమాదం

- రాజుపాలెం మండలం నెమలిపురి వద్ద ఘటన
- అక్కడి కక్కడే ఇద్దరు మృతి
- ఆసుపత్రి తరలిస్తుండగా డ్రైవర్ మృతి
- సంఘటనా స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు



**రాజుపాలెం, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా రాజుపాలెం మండలం పెద నెమలిపురి గ్రామ శివారులో అద్దంకి నార్కెట్ పల్లి హైవే రోడ్డులో ఆదివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు దుర్మరణం చెందారు. సమీపంలో ఉన్న శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గుడి వద్ద ఈ సంఘటన జరిగింది. సంఘటనా. స్థలాన్ని పరిశీలించి పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఎప్పటికప్పుడు పోలీసులకు తీసుకోవాల్సిన చర్లపై ఆదేశాలు జారీ చేశారు. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు అక్కడిక్కడే మృతి చెందారు.మరొకరిని చికిత్స నిమిత్తం నరసరావుపేట ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందారు. సంఘటన విషయం తెలుసుకున్న వెంటనే జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు హుటాహుటిన ప్రమాదం జరిగిన స్థలానికి వెళ్లి ప్రమాదం జరిగిన తీరును స్వయంగా పరిశీలించినారు. ఈ దుర్ఘటన జరగడానికి గల కారణాలను సత్తెనపల్లి రూరల్ సీఐ , రాజుపాలెం ఎస్సై ఎస్పీకి వివరించారు. పోలీసులకు కథనం ప్రకారం వివరాల ఇలా ఉన్నాయి. మృతులు హైదరాబాదు నుండి ప్రకాశం జిల్లా మద్దిపాడు మండలం పెద్ద కొత్తపల్లి గ్రామంలో జరిగే శుభకార్యానికి వెళుతుండగా ఈ ప్రమాదం జరిగినట్లు సత్తెనపల్లి రూరల్ సీఐ వివరించారు. మృతదేహాల ను పోస్టుమార్టం నిమిత్తం నరసరావు పేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ తో పాటు పల్నాడు జిల్లా డిటిఓ జి. సంజీవ్ కుమార్ , పిడుగురాళ్ల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సిహెచ్. రాంబాబు, హైవే ఇంజనీర్, రామకృష్ణ , సత్తెనపల్లి రూరల్ సీఐ ఎంవి.సుబ్బారావు , రాజుపాలెం ఎస్సై వేణుగోపాల్, నకరికల్లు ఎస్సై జిల్లా సురేష్ బాబు ఉన్నారు.

**ప్రమాదం వివరాలు ఇలా**

రాజుపాలెం మండలం పెద్ద నెమలిపురం గ్రామ శివారులో అద్దంకి నార్కెట్ పల్లి హైవే రోడ్డులో గల శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గుడి వద్ద ఏపీ 39 యు డబ్ల్యూ 0055 అనే నెంబర్ గల సిమెంట్ ట్యాంకర్ నెల్లూరు నుండి దాచేపల్లి వైపు వెళుతోంది. ఈ ట్యాంకర్.శ్రీ సిమెంట్ ఫ్యాక్టరీకు పోతున్నట్లు చెప్పారు. డ్రైవర్ నిద్ర మత్తులో హైవే రోడ్డు పై ఉన్న డివైడర్ ను బలంగా ఢీకొట్టడంతో లారీ రాంగ్ రూట్ లోనికి వెళ్లి సిమెంట్ ట్యాంకర్ బోల్తా పడినట్లు పోలీసులు చెబుతున్నారు. అదే సమయంలో పిడుగురాళ్ల వైపు నుండి ప్రకాశం జిల్లా వైపు వెళుతున్న ఏపీ 39 క్యూ డి 6289 నెంబర్ గల మారుతి స్విఫ్ట్ డిజైర్ కారుపై ట్యాంకర్ పడింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న షేక్ నజీరా, షేక్ నూరుల్లా, షేక్ హబీబుల్లా అనే ముగ్గురు చనిపోయారు. వీళ్ళందరూ ప్రకాశం జిల్లా మద్దిపాడు మండలం పెద్ద కొత్తపల్లి గ్రామానికి చెందినవారుగా గుర్తించారు., మృతి చెందిన వారిలో ఒక మహిళతోపాటు, ఒక యువకుడు ఉన్నారు. వీరిద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. . కారు నడుపుతున్న వ్యక్తి కొన ఊపిరితో ఉండగా కారు నుంచి బయటకు తీసి చికిత్స నిమిత్తం. అంబులెన్స్ లో నరసరావుపేట ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో చనిపోయాడు. ఈ వ్యక్తిని కార్ డ్రైవర్ గా గుర్తించారు. .మృతిచెంది ముగ్గురు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం నరసరావుపేట గవర్నమెంట్ హాస్పిటల్ కు తరలించారు. రాజుపాలెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఏపీపీఎస్సీ
గ్రూప్-2 మెయిన్స్
ఫిబ్రవరి 23, 2025

# సార్.. భయమేస్తోంది..!
# నో....నేనున్నాను..!





**ఎ.పి.పి.ఎస్సీ గ్రూప్-2 మెయిన్స్‌కి రోజులు దగ్గర పడుతున్న కొద్దీ దడ మొదలవుతోంది. సంవత్సరాలు, నెలలు దాటుకొని రోజుల్లోకి వచ్చేశాం. ఒక ఏస్పిరెంట్ తాను జమ్ము-కాశ్మీర్ బోర్డర్‌లో సైన్యంలో జాబ్ చేస్తున్నారు. 'సార్ ఐదు సంవత్సరాల నుండి ప్రిపేరవుతున్నాను.... పరీక్ష దగ్గరయ్యే కొద్దీ భయం వేస్తుంది సార్' అని మెసేజ్ పెట్టారు. ఇలా చాలామంది మెసేజ్‌లు చేస్తుంటే నాకు భయమేసి మీలో ధైర్యాన్ని నింపడానికి ఈసారి ఈ ఆర్టికల్ రాస్తున్నా మీకోసం.**

- నిజానికి పరీక్ష దగ్గరయ్యేకొద్దీ ఒకలాంటి భయం ఆవరించడం సహజమే. ఇది అతీతం కాదు, బాగా సిన్సియర్‌గా ప్రిపేరయిన వారికి భయం కలగాలి. భయం కలిగితేనే పరీక్ష రాయడానికి మీరు ఎలర్ట్‌గా ఉన్నట్లు. అలాగని అతి భయం వద్దు. అది ఆందోళనకి దారితీస్తుంది. అసలు భయం ఎందుకు? 'ఇన్నాళ్ళు ప్రిపేరయ్యాం కదా..... రేపు ఏదన్నా తేడా పడుతుందేమో? అప్పుడెలా?'. గౌతమ బుద్ధుడు ఏమి చెప్పారో తెలుసా? 'భయపడినవారికి భవిష్యత్ లేదు'. ఎప్పుడో జరిగే లేదా జరగని దానిగురించి ఇప్పుడు నుండే భయపడితే ఆ భవిష్యత్ నాటికి అసలు భయపడేవారే ఉండకపోవచ్చు. ఎందుకంటే రేపటి గురించి లేదా ఒక అరగంట తరువాత ఏం జరుగుతుందో తెలియని మనం ఫ్యూచర్ గురించి భయపడటం, డిసైడ్ చేయటం ఫూలిష్ కదా!

**ఎస్! మెయిన్స్ పరీక్ష అంటే మనం ఎందుకు భయపడుతున్నామో చెప్పనా?**

- ఒకటి! మన మెదడులో ఈ పరీక్షకి సంబంధించినవే కాకుండా, వేరేవేరే అంశాలు చోటు చేసుకొని ఉండటం వల్ల చదివినవి గుర్తురాక, కంగారు మొదలవుతుంది. కనుక ఈ పదిరోజులు గ్రూప్-2 మెయిన్స్‌కి సంబంధించిన అంశాలు తప్ప వేరేవీ గుర్తుపెట్టుకోవద్దు. ఒకవేళ అవి ఫోర్స్‌డ్‌గా వస్తున్నా బయటికి నెట్టివేయండి.
- రెండోది!... ఇప్పటికీ చదివిన వాటిలో ఇంకా పరీక్ష పది రోజులనంగా సబ్జెక్ట్‌లో డౌట్స్ వస్తుంటే అస్సలు పట్టించుకోకండి. నెగ్లెట్ చేయండి. ఈ ఐదు సంవత్సరాలుగా చదువుకుంటూ వస్తున్నది చాలు. కొత్త, సరికొత్త డౌట్స్ పెట్టుకోకండి. ఇలాంటి డౌట్స్ పరీక్ష రోజు వరకూ ఉంటాయి. అందరికీ ఉంటాయి. డౌట్‌గా పరీక్షకు వెళ్ళవద్దు. మనం ఎగ్జాంని బాగా రాస్తాం అని వెళ్ళండి. ఎందుకంటే మనము బాగా చదివాము కాబట్టి. భయం వీడి ముందుకు సాగండి.
- ఇక, మూడవది... సోషల్ మీడియా వల్ల కలిగే భయం. ఇదెలాగంటే, గ్రూప్-2 మెయిన్స్ ఎగ్జామ్ ఇంకా జరగనే లేదు. అప్పుడే సోషల్ మీడియా కటాఫ్ చెప్పేస్తుంది. హిస్టరీలో ఒక పాట ఉంది. "అంతన్నాడే.... ఇంతన్నాడే... గంగరాజు" అన్న చందాన సోషల్ మీడియా తయారయింది. వాట్ నాట్ అన్నట్లు పరీక్షల గురించి ఉద్యోగార్థుల్లో ఒక రకమయిన ఫోబియాని జమ చేస్తున్నారు. దీనితో ఉద్యోగార్థుల్లో భయం మొదలవుతోంది.
- నేను చెప్పేదేమంటే, ఈ పదిరోజులయినా కనీసంలో కనీసం మొబైల్ స్విచ్ ఆపేయండి. ప్లీజ్.. దానివల్ల మీ ప్రిపరేషన్ ముందుకు సాగదు. తప్పదు అంటే రోజులో ఒక గంట చూడండి. అది కూడా జస్ట్ ఇన్ఫర్మేషన్ కొరకు. సెల్ ఆపేస్తే సగము భయాలు పోతాయి.
- ముందు మిమ్మలను మీరు నమ్ముకోండి. మీ బలాలు-బలహీనతలు మీకు కాక మాకు తెలుసా? కనుక బలాలను పెంచుకోండి, బలహీనతలను తగ్గించుకోండి. ఇలా చేయవలెనంటే మానసిక బలం ముఖ్యం. ఎంతగాఅంటే కొండలు పిండి చేసేటంత. జాబ్ కొట్టాలన్న బలమయిన కోరిక మీకు ఉండాలి. బలమైన కోరిక అంటే జాబ్ కొట్టేంతగా. నేను నా జీవితాన్ని మెరుగుపెట్టు కోవాలంటే జాబ్ ఒక సాధనం కావాలి. సహకారం కావాలి, వాహకం కావాలి అనుకోండి.
- మనదేశంలో చాలామందిని సంతృప్తి పరచడానికి మనం జాబ్ కొట్టాలి- తల్లి, తండ్రీ, అత్త-మామ, ఇరుగు-పొరుగువారు, తమ్ముడు, చెల్లెలు, సేవకుడు... వీళ్ళందరి కోసం కూడా మనం జాబ్ కొట్టవలసి ఉంది. ఇదొక పరువూ-ప్రతిష్ఠల సమస్య. నేను పదో తరగతి చదివేటపుడు తరచుగా మా నాన్న ఇలా అనేవారు... 'నీవు గనక పదో తరగతి పాసవ్వకపోతే నా పరువు తీస్తావు- అంతేకాదు, మన కుటుంబపు పరువూ తీస్తావు' అనేవారు. అది ఆ వయసులో నాకు అర్థం అయ్యేది కాదు.
- సరే, జనాలకి సేవ చేయాలని కాదు గానీ మన బతుకుదెరువుకోసమన్నా మనం ఒక గవర్నమెంటు జాబ్ కొరకు ప్రయత్నించాలి - 'పొట్ట చేత పట్టుకొని ఉద్యోగానికి వచ్చాను' అంటుంటాం. ఆ పొట్టకూటి కోసమే కదా మనం ఏం చేసినా! ఎంత చేసినా! బ్రతికున్నంతవరకు బతుకుదెరువు గవర్నమెంటు జాబ్ వల్ల భద్రంగా ఉంటుంది కనుక, ఒక గట్టి ప్రయత్నం చేద్దాం బ్రో.. కనుక భయం వదిలి పరీక్షకి సిద్ధం అవ్వండి- ప్రిపరేషన్ అంతా తెర వెనుక జరగాలి. ఫలితాల రోజున దమ్ము చూపుకుంటూ జాబ్ కొట్టి తెర ముందుకు రావాలి. భయపడకండి! నేనున్నాను.



- సిన్సియర్‌గా ప్రిపేరయిన వారికి భయం కలగటం సహజమే. అది పరీక్ష రాయడానికి మీరు ఎలర్ట్‌గా ఉన్నట్లు సూచనగా భావించవచ్చు.
- ఈ పదిరోజులు గ్రూప్-2 మెయిన్స్‌కి సంబంధించిన అంశాలు తప్ప వేరేవీ గుర్తుపెట్టుకోవద్దు.
- ఇప్పటివరకు చదవని నూతన అంశాలను, డౌట్స్ అస్సలు పట్టించుకోకండి.
- ఈ పదిరోజులయినా కనీసంలో కనీసం మొబైల్ స్విచ్ ఆపేయండి. ముఖ్యంగా సోషల్ మీడియాకు దూరంగా ఉండండి.
- ముందు మిమ్మలను మీరు నమ్ముకోండి.



హిస్టరీ రఫీసార్,
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

డియస్సీ
టెట్ ప్రత్యేకం

# జాగ్రఫీ



**ఉత్తర అమెరికా ఖండం**

$7^{0}12'$ నుండి $83^{0}38'$ ఉత్తర అక్షాంశాలు మరియు $12^{0}8'$ నుండి $172^{0}3'$ పశ్చిమ రేఖాంశాల మధ్య విస్తరించి ఉన్నది.

**సరిహద్దులు :**

- ఉత్తరం - ఆర్కిటిక్, తూర్పు - అట్లాంటిక్, పశ్చిమం - పసిఫిక్, దక్షిణం - మెక్సికో సింధూ శాఖ
- ప్రపంచంలో పొడవైన తీరరేఖ గల దేశం కెనడా (96,550 కి.మీ.)
- ప్రపంచంలో 'సిలికాన్ వ్యాలీ'గా పిలువబడే ప్రాంతం : శాన్ ఫ్రాన్సిస్కో
- ప్రపంచంలో 'హాలీవుడ్'గా పిలువబడే ప్రాంతం : లాస్ ఏంజిల్స్
- నాలుగవ అతిపెద్ద ఖండం
- భారతదేశం కన్నా 8 రెట్లు పెద్దది.
- ఈ ఖండంలో దేశాల సంఖ్య 23
- హవాయి దీవుల రాజధాని అయిన హొనాలూలు నగరాన్ని క్రాస్‌రోడ్స్ ఆఫ్ ది పసిఫిక్ అని పిలుస్తారు.
- ప్రపంచంలో కెల్లా అతిపెద్ద దీవి గ్రీన్‌లాండ్
- గ్రీన్‌లాండ్ రాజధాని కలాడిట్ మానట్. ఇది ఖండాల పరంగా ఉత్తర అమెరికాలో ఉన్న డెన్మార్క్ సార్వభౌమాధికారం కింద ఉన్నది.




- పనామా కాలువ వాణిజ్య పరంగా ఈ ప్రాంతంలో అత్యంత ప్రధానమైనది. ఇది న్యూయార్క్ నుండి శాన్ ఫ్రాన్సిస్కోకు పయనించే మార్గాన్ని 12,640 కి.మీ.ల మేరకు దూరం తగ్గిస్తుంది.
- ఇటలీ దేశపు అన్వేషకుడు అయిన అమెరికో వెస్పూచి పేరు మీదుగా అమెరికాకు ఆ పేరు పెట్టడమైనది.
- ప్రపంచంలో అతిపెద్ద ఎయిర్ క్రాఫ్ట్ అసెంబ్లింగ్ కేంద్రం - సియాటెల్ (వాషింగ్‌టన్)
- ఐరన్ 4 స్టీల్ కాపిటల్ ఆఫ్ ది వరల్డ్ అని పిట్స్‌బర్గ్‌ని పిలుస్తారు.
- ప్రపంచంలో వెడల్పయిన జలసంధి : డేవిస్ జలసంధి. ఇది గ్రీన్ లాండ్, బఫిన్ లాండ్‌లను వేరు చేస్తుంది. మరియు బఫిన్ అఖాతము, లాబ్రెడార్ సముద్రాలను కలుపుతుంది.
- కొలరాడో పీఠభూమి యొక్క నైరుతీ మూలలో కొలరాడో నది యొక్క గ్రాండ్ కాన్యన్ ఉంది.
- కొలరాడోలోని రాకీ పర్వతాలు మరియు ఉత్తర మరియు మధ్య ఉటాలోని రాకీస్ యొక్క యుంటా పర్వతాలు మరియు వాసచ్ పర్వతాల శాఖలచే సరిహద్దుగా ఉంది.
- కొలరాడో పీఠభూమిః ఇది రాఖీ మరియు సియర్రానెవడా శ్రేణుల మధ్య ఉంది.
- కొలంబియా-స్నేక్ పీఠభూమి : ఇది రాఖీ మరియు కాస్కేట్ పర్వత శ్రేణుల మధ్య ఉన్నది.
- మెక్సికన్ పీఠభూమిః సియర్రా మాడ్రే ఆక్సిడెంటాలస్ మరియు సియర్రా మాడ్రే ఓరియంటాలిస్ పర్వత శ్రేణుల మధ్య ఉంది.
- యుకాన్-కుషుకాన్ పీఠభూమి : ఇది అలాస్కాలోని బ్రూక్ మరియు అలాస్కా శ్రేణుల మధ్య విస్తరించి ఉన్నది.
- రాఖీ పర్వతాలు కెనడా, యుఎస్ఏ, మెక్సికోలో విస్తరించి ఉన్నాయి.
- అపలేచియన్ పర్వతాలు : ఇవి పురాతన ముడుత పర్వతాలు. ఇవి కెనడా, యుఎస్ఏలలో విస్తరించి ఉన్నాయి. ఇవి బొగ్గు నిల్వలకు ప్రసిద్ధి.
- బేరింగ్ జలసంధిః ఆర్కిటిక్, బేరింగ్ సముద్రంను కలుపుతుంది.



పాదం సుధాకర్
ఫ్యాకల్టీ, హైదరాబాద్.



# కష్టాల కడలిలో ఆటోవాలా

**పెదకాకాని, మేజర్ న్యూస్ :** నిన్న మొన్నటి వరకు ఉద్యోగ యువతకు ఉపాధిగా ఉన్న ఆటో రంగం నేడు ప్రతికూల పరిస్థితి ఎదుర్కొంటుంది. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చినవారికి తక్కువ పెట్టుబడిదో కాస్తో కూస్తో ఉపాధి చూపేది ఆటోనే.దీంతో ఆటోలపై ఆధారపడి జీవించేవారు అధికమయ్యారు. ప్రస్తుతం మండల పరిధిలో సుమారు 2 వేలు ఆటోలు ఉన్నాయి. బయటనుంచి వచ్చే ఆటోలు సుమారు 2 వేలు ఆటోలు వస్తాయి.వీటిపై ఆధారపడి వేల సంఖ్యలో ఆటో డ్రైవర్లు ఉన్నారు. కొంతమంది ఆటోలు కొని అద్దెకిచ్చి ఉపాధి పొందుతున్నారు. ఎక్కువమంది ఆటోలనే ఉపాధిగా ఎంచుకోవడంతో అద్దె ఆటోలకు ఎక్కువ గిరాకి పెరిగింది. దీంతో ఆటలకు ఎక్కువ అద్దె చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడ్డాయి. ఇదే క్రమంలో పెరిగిన ఆటోల సంఖ్య కారణంగా ప్రయాణికుల సంఖ్య తగ్గింది. దీంతో ఆదాయాలు కనీసంగా పడిపోయాయి. ఫలితంగా ఈ పని గిట్టుబాటు కావడం లేదని ఆటో డ్రైవర్లు వాపోతున్నారు. రెండు మూడు సంవత్సరాల క్రితం వరకు రోజుకు అద్దె, పెట్రోలు, డీజల్ ఖర్చులు మినహాయిస్తే రూ. 250 నుండి 300 వరకు ఆటోవాలాకు ఆదాయం సమకూరుతుంది. ప్రస్తుతం అది రూ.150,200 కు పడిపోయింది. ఆటోవాలాల్లో ఎక్కువమంది ఫైనాన్స్ పద్ధతుల్లోనే తీసుకున్నారు. వీరు నెలకు రూ. 4 వేల నుండి 6 వేల వరకు కిస్తీలు చెల్లించాల్సి ఉంది. దీంతో వచ్చిన కాస్త మొత్తం కిస్తీలకు చెల్లించేందుకే సరిపోతుంది. ఇక కుటుంబం గడవడానికి ఇంట్లో వారు వేరొక పని చేయాల్సి వస్తోంది.

## పెరిగిన పెట్రోల్,డీజిల్ విడిభాగాల ధరలు



ఇటీవల కాలంలో పెట్రోలు, డీజిల్ ధరలు తరచూ పెరుగుతున్నాయి. ఇవి మా ఆదాయంపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తున్నాయి. ఏదైనా చిన్న రిపేర్ వస్తే ఇక మా సంగతి చెప్పనక్కర్లేదు. ఫైనాన్సులో ఆటలు తీసుకుంటే ఈఎంఐ లు కట్టలేక ఇందుకోసం మరోచోట అప్పు చేయక తప్పదు. ఆటో నడపడం కష్టంగా మారింది...

– సత్యనారాయణ, పెదకాకాని

## ఇక ప్రభుత్వం వారే ఆదుకోవాలి



గతంలో ఆటోలు తక్కువగా ఉండి రాబడి బాగానే ఉండేది. కానీ ప్రస్తుతం ఆటోలు ఎక్కువగా ఉండటంతో రాబడి తగ్గి కుటుంబ పోషణ కష్టంగా మారింది. గత ప్రభుత్వంలో పిల్లలకు అమ్మ ఒడి, వాహన మిత్ర వచ్చాయి. దీనికి తోడు ఆటో బాడుగులకు కొద్దిగా గొప్ప వచ్చేవి. ప్రస్తుత ప్రభుత్వం వారు వీటిని ఇవ్వకపోవడంతో కుటుంబం గడపడం కష్టంగా మారింది. ఇక ప్రభుత్వం వారే ఆదుకోవాలి.

– బి.బాబురావు, వెనిగండ్ల

## కూలి కూడా రావడం లేదు



నేను 25 సం.రాల నుండి ఆటో ఫీల్డ్‌లో ఉన్నాను. అప్పట్లో కుటుంబం ఖర్చులకు సరిపోయేది. ప్రస్తుతం ఆటో నడపడం కష్టంగా మారింది. కుటుంబం గడపడం కోసం ఇంట్లో వాళ్ళు కూడా పనికి వెళ్లాల్సి వస్తుంది.

– పి. నాగేశ్వరరావు, నంబూరు

## ఆయిల్ ధరలతో ఇక్కట్లు



ప్రస్తుతం పెరిగిన ఆయిల్ ధరల వల్ల చార్జీలు పెంచాం. 4 సిటీ బస్సులు కంతేరు కొప్పురావురు మీదుగా గుంటూరు తిరుగుతున్నాయి. దీంతో ఎక్కువమంది సిటీ బస్సులో ఆశ్రయిస్తున్నారు. ఫలితంగా మాకు ఆదాయం తగ్గిపోయాయి. దీంతో మా ఆదాయం గణనీయంగా పడిపోయింది.

– నాగరాజు, కొప్పురావూరు


## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య

అక్షరానికి నైతికతను అద్ది దేశవ్యాప్తంగా 23 ఎడిషన్లతో సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం "నేటి దినపత్రిక సూర్య" చేపట్టింది, అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో "నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు, గుంటూరు జిల్లాలలో ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులకు నియమించుకోవదలిచాము. కావలెను. ఆసక్తిగల వారు ఈ క్రింది మండలాలకు ఈ నెల 31వ తేదీలోగా ఇంటర్వ్యూకి ఈ క్రింది అడ్రస్సులో సంప్రదించగలరు.

1.తాడికొండ, 2. తుళ్ళూరు, 3. మేడికొండూరు, 4. ఫిరంగిపురం, 5. ప్రత్తిపాడు, 6. పెదనందిపాడు, 7. కాకుమాను, 8.వట్టిచెరుకూరు, 9.అమరావతి, 10.గుంటూరు రూరల్, 11.గుంటూరు జిల్లాపరిషత్, 12. దాచేపల్లి, 13. బొల్లాపలి, 14. పెదకూరపాడు, 15. పొన్నూరు

పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777

జిల్లా ఇన్‌చార్జిలు : జి.శ్రీనివాసరావు సెల్ : 9959426987 ఆర్.డి.నాయక్ సెల్ : 8897455466

ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాంతీయ కార్యాలయం, 9/1, అరండల్‌పేట, గుంటూరు.

## నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

| | | | |
|---|---|---|---|
| పి. బాలు (చిన కొండయ్య)<br>బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.<br>సెల్ : 9705554777 | జి.శ్రీనివాసరావు<br>గుంటూరు జిల్లా ఇన్‌చార్జి<br>సెల్ : 9959426987 | షేక్ లాల్ అహ్మద్<br>పెదకాకాని రిపోర్టర్<br>సెల్ : 9676743627 | |
| ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.)<br>స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా.<br>సెల్ : 8897455466 | జి.హిరన్మాయి(కన్నల్)<br>నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి<br>జిల్లా క్రైమ్ రిపోర్టర్ | చెట్టిపోగు కాశి<br>దాచేపల్లి రిపోర్టర్<br>సెల్ : 9963343327 | |
| శేషగిరి రాజు<br>మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి<br>సెల్ : 8341408201 | వై.ఏసుబాబు<br>గురజాల ఆర్సీ ఇన్‌చార్జి<br>సెల్ : 9701250872 | బి.పూర్ణచంద్రరావు<br>సత్తెనపల్లి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9866246951 | చెవుల రంగారావు<br>మెడికల్ రిపోర్టర్, గుంటూరు<br>సెల్ : 9490544635 |
| యం.కృష్ణ<br>మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9393309149 | వి.రవికుమార్<br>తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 99083 38200 | డి. చైతన్య<br>వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9381968453 | వి.లూథర్<br>నరసరావుపేట రిపోర్టర్<br>సెల్ : 7799382078 |
| జి.ఏలియా<br>ముప్పాళ్ళ రిపోర్టర్<br>సెల్ : 9392231959 | బి.సాంబశివరావు<br>రాజుపాలెం రిపోర్టర్<br>సెల్ : 9949382676 | రమేష్<br>దుగ్గిరాల రిపోర్టర్<br>సెల్ : 9866782780 | ఎస్.వెంకటేశ్వర్లు<br>పొన్నూరు రిపోర్టర్<br>సెల్ : 9948175840 |
| కె.నాగరాజు<br>రిపోర్టర్, గుంటూరు<br>సెల్ : 7799881000 | డి.రమేష్<br>ఈపూరు రిపోర్టర్<br>సెల్ : 9110734898 | పి.లక్ష్మీనారాయణ<br>నూజెండ్ల రిపోర్టర్<br>సెల్ : 9666474953 | ఎస్.కె. రవూఫ్<br>శావల్యాపురం రిపోర్టర్<br>సెల్ : 7989434737 |
| అక్కిరెడ్డి<br>నరసరావుపేట మెడికల్ రిపోర్టర్<br>సెల్ : 9849134987 | బి.గురవయ్య<br>వినుకొండ క్రైం రిపోర్టర్<br>సెల్ : 9908340426 | వి.లక్ష్మీనారాయణ<br>రెంటచింతల రిపోర్టర్<br>సెల్ : 8500079075 | పి.వెంకటేశ్వర్లు<br>దుర్గి రిపోర్టర్<br>సెల్ : 8185815858 |
| టి.శ్రీకాంత్<br>వెల్దుర్తి రిపోర్టర్<br>సెల్ : 9912818723 | పి.మణికంఠ<br>మాచర్లటౌన్ రిపోర్టర్<br>సెల్ : 7013169885 | ఎస్.డి.మహబూబ్<br>మాచర్ల క్రైం రిపోర్టర్<br>సెల్ : 9989124898 | ఎం.కోటేశ్వరరావు<br>మాచవరం రిపోర్టర్<br>సెల్ : 6303775169 |
| డి.మల్లికార్జునరావు<br>యడ్లపాడు రిపోర్టర్<br>సెల్ : 8309237441 | రమేష్<br>క్రోసూరు రిపోర్టర్<br>సెల్ : 9493148828 | ఎస్.విజయభాస్కర్<br>గుంటూరు రిపోర్టర్<br>సెల్ : 9440822538 | షేక్ నాగూర్<br>నకరికల్లు రిపోర్టర్<br>సెల్ : 98489 26300 |
| పి.ఆనంద్<br>వినుకొండ రూరల్ రిపోర్టర్<br>సెల్ : 8125125239 | నాగరాజు<br>మంగళగిరి టౌన్ రిపోర్టర్<br>సెల్ : 9032258913 | రమేష్<br>నరసరావుపేట రూరల్ రిపోర్టర్<br>సెల్ : 7075942600 | "నేటి దినపత్రిక సూర్య"<br>ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం.<br>9/1, అరండల్‌పేట, గుంటూరు. |